
## ఇల్లిందల సరస్వతీ దేవి

# పచయిత్రీ రచయిత్రీ




హాల్లో మంచమ్మీద పడుకున్న సుందరమ్మ తలుపు చప్పుడుకు తలెత్తి చూసింది. అప్పటికి తలుపులు మెల్లిగా తెరుచుకుని లోపలి వచ్చినావిడ కుర్చీలో కూర్చుంటూ అటూ ఇటూ చూస్తోంది.

సుందరమ్మ మెల్లిగా మంచమ్మీద లేచి కూర్చుని ఆ వచ్చినదెవరా అని చూస్తున్నది.

నీలంపూల నైలాన్ చీరె - దానికి జోడైన జాకెట్ - చామన ఛాయ - చారడేసి కళ్లు కావు గాని మరీ చిన్నవి కావు. మనిషి ఒత్తరి కాదు గాని - మరీ అంత సన్నగానూ లేదు. తలవెం (ట్రుకలు రిబ్బన్‌తో పైకి కట్టుకుంది. చేతిలో ఒక హాండ్ బాగు -ఎత్తు మడమల జోళ్లూ, కళ్లకు నల్లటి అద్దాలు.

సుందరమ్మకు ఆమెను ఎప్పుడూ చూసినట్లని పించలేదు. ఎవరని అడిగితే బాగుండదని లోపల వున్న కూతురి రాకకోసం ఎదురు చూస్తోంది.

టెలిఫోన్ మోగింది.

ఉమ రిసీవరెత్తి 'హలో' అంటూ ఇటూ అటూ చూసింది.

"ఏం చేస్తున్నావు? సామాను తెప్పించావా?"

నవ్వుతూ "అప్పుడే సామాన్లు తెప్పించటమా? ఇంకా అసలు ఏర్పాట్లు కానిదేనా?"

"ఇంకా ఎప్పుడు?"

"పార్వతికి చెప్పాను, ఇవాళ కొన్ని ఏర్పాట్లు జరుగుతాయి గాని, నిశ్చింతగా మీరు ఆఫీసు పనులు చేసుకోండి. సరేనా? టెలిఫోను పెట్టెయ్యనా?"

"అప్పుడే పెట్టకు. పాపేం చేస్తోంది? నీవు భోజనం చేశావా?"

"ఆఫీసులో కూర్చున్నా ఇంటి గొడవేనా? మీరు ఇంటి కొచ్చేసరికి చూడండి - ఎన్ని పనులవుతాయో? కాస్త టైమియ్యండి చెయ్యటానికి-"గొల్లున నవ్వింది.

"సరే సరే" టెలిఫోను పెట్టేసిన చప్పుడు.

"అబ్బబ్బ. ఆయన తొందర చూడమ్మా?" ఉమ హాల్లోకి వచ్చి తల్లి మంచమ్మీద కూర్చుంది. కుర్చీలో

# అంతేమరి మాకు చూపుదు వేళ్ళులేవ్...!

అంతేమరి మాకు చూపుదు వేళ్ళులేవ్!
చిటికిన వేలు చీక్కుంటూ
తీరంలేని సముద్రం వెంట
తీర్థయాత్రకు పోయిన
మోహన బాలకుదు......!
అంతేమరి మాకు చూపుదు వేళ్ళులేవ్!!
గుండెల్లో తోడుకున్న పెరుగు
కవ్వించుకుని, నవ్వించుకుని
మందారాలు పువ్వించుకుని
వొళ్ళు...వొళ్ళంతా చల్ల చిందించుకుని
వగ పేటికి............!
అంతేమరి మాకు చూపుదు వేళ్ళులేవ్!!
మీరేమైనా ఇటు వస్తారా! చూస్తారా!
మా అక్షరాల శిరస్సుల నేత్రాంచలం కప్పతారా!
ఆంధ్రదేశానికి కవిత్వం అవసరంలేదని
నా హృదయ వాదన!
ఒక్క మా మోహన బాలకుడూ
మా మేమూ...
మెడ చుట్టూ ఏడు రంగుల పీలికలు చుట్టుకుని
చెరుకుముక్క నములుకుంటూ
రెండణాల పెద్ద బూరలు ఊదుకుంటూ
ఒక్క మా మోహన బాలకుడూ
మా...... మేమూ......
ఫ్రంటు జేబులో నెమలి బతుకున్న నెమలి ఫించం
పక్క జేబులో పిల్లన, అల్లన, ఝల్లన గ్రోవి...!
పెట్టుకుని...!
పలకమీద కవిత్వం రాసే
ఒక్క మా మోహన బాలకుడూ!
మా... మేమూ...!!
ఇంకా మీక్కనిపించలేదంటే
వేళ్ళెందుకు? కాళ్ళెందుకు? కళ్ళెందుకు?

అంతేమరి మాకు చూపుదు వేళ్ళులేవ్!
సూర్యదేముంది సెగరెట్టు బిళ్ళ, నిప్పగుల్ల
ఉఫ్... ఉఫ్... ఉఫ్...!
చుట్టా, బీడీ కూడా వెలిగించుకోవచ్చు
ఆ చంద్రుడేనా పర్వాలేదు
జలుబు చేసినప్పుడు ముక్కు తుడుచుకోను
స్టెరిలైజ్డ్ రౌండ్, హాండ్ కర్చీఫ్!
ఆకాశమంటే మాకనంత గౌరవం
ఆలోచనల నిచ్చెనెక్కి
నింగికి రెండు డబ్బాల నీలం రంగు వేసింది మేమే...!
ఎప్పుడూ ఏటవాలుగా వంగి
మా స్నేహితుడు
సముద్రాన్ని ప్రేమించమని చెప్పిందీ మేమే...!!
ఏదో... మేమేదో...
దోమరులం... పామరులం... కవితా నౌకరులం
కవిత్వం పడవలు చేద్దామని
పుట్టిందిలగాయితు వెదుకుతున్నా
ఒక్క తెల్లకాగితమైనా దొరకలేదు
ఈ దేశంలో...!
ఎవరైన కలంలో సిరానింపుతూ కనిపిస్తే
సోక్రటీసు గొంతులోకి విషం
జారుతున్న దృశ్యమే గుర్తుకొస్తుంది మాకు!
ఏంచేద్దాం భాయీ! నిర్మోహీ!
చిటికెన వేలు చీక్కుంటూ
ఇంకేమీ మాట్లాడకు
భూమి గర్భంలో నొప్పి చెట్టు
మొలిచిందని ఎవరికీ చెప్పకు...!!!

...గౌస్

[వేగుంట మోహనప్రసాద్‌కు ప్రేమతో]

కూర్చున్నదెవరో తెలియక చూస్తోంది. ఉమ ఎప్పుడూ చూడని ముఖం

"నమస్కారమండి. నన్ను మీ ఇంటికి వెళ్లమని పార్వతిగారు ఫోను చేశారు. నేను వచ్చి ఐదు నిమిషాలయింది" అన్నదావిడ చేతికున్న గడియారం చూసుకుంటూ.

"క్షమించండి. పాపకు భోజనపుటేర్పాట్లు చేస్తున్నాను. అయితే పార్వతి మీకు ఫోను చేసిందా? మా పాప పుట్టినరోజు ఎల్లుండి. మావారేమో సరదాపడి తన ఆఫీసు వాళ్లనూ, స్నేహితులనూ వంద మంది వరకూ పిలిచారు. ఆ పార్టీకి తగినట్టుగా పిండి వంటలు వుండాలి. చేసిపెట్టే వారెవరయినా తనకు తెలిస్తే పంపమని పార్వతికి ఫోను చేశాను. మీకెవరయినా తెలుసా?"

"మీకు ఏమేమి కావాలి? ఎంతెంత చెయ్యాలి? నూరుమంది కంటున్నారు కదా?" ఆమె కాగితం, పెన్సిల్ బ్యాగ్‌లో నుంచి తీసుకుని రాయటానికి సిద్ధంగా వుంది.

"రెండు స్వీట్లూ, ఒక హాట్ కావాలి. ఆ రెండు స్వీట్లలో ఒకటి కేక్ వుండాలి. డ్రింక్సు విడిగా తెప్పిస్తానన్నారు. వందమందికి ఎంతెంత చేయాలో నాకు తెలియదండి. ఇదే మొదటి పుట్టినరోజు. సరదా పడి పిలిచేశారు."

"అలాగా. అయితే రెండు రోజుల పాటు ఉండేటట్టు చెయ్యాలా?"

"అవును. ఆనాడు రానివాళ్లు మరునాడు రావచ్చు. చూడండీ-చేసిన వస్తువులు మాత్రం రుచిగా వుండాలి! ఆఫీసర్లు వస్తారు. మావారు మొదట హోటల్‌కి ఆర్డరిస్తామన్నారు. కాని - పార్వతే వద్దంది. ఎందుకంటే నిలవసరుకు కూడా కలిపి సప్లయి చేస్తారట. తనే ఎవరినయినా మాట్లాడతానన్నది."

"సరే. ఇటువంటి పార్టీలలో బాదుషాలు, జిలేబీ, జాంగ్రీ చేస్తూ వుంటారు సామాన్యంగా. వీటిలో ఏదో ఒకటి చేయించుకోండి. రెండో స్వీట్ కేక్ అన్నారు హాట్ సమోసాలు బాగుంటాయా?"

"చెప్పామగా. ఇదే మొదటి పార్టీ. ఏవి బాగుంటాయంటే అవే చేయిద్దాము."

"ఎల్లుండే కనుక సామాను లిస్టు చెప్ప మంటారా? ఆసరుకులన్నీ తెప్పించి బాగుచేయించి వంట యింట్లో పెట్టించండి. సమోసాలకు బంగాళా దుంప - బటానీ తెప్పించండి. సామాను మాత్రం ఖచ్చితంగా ఏ మాత్రం తక్కువ కాకుండా తెప్పించి సిద్ధంగా వుంచాలి. రెండవ సంగతి:— కేక్ కావాలన్నారు, మరి మీదగ్గర ఓవెన్ వుందా?"

"లేదండీ" అన్నది అదేమిటో తెలియక.

"సరే అది బేకరీ నుంచి అద్దెకు తీసుకోవచ్చులెండి."

"మీకు తెలిసిన వాళ్లున్నారా? ఎంత మందిని పంపించినా రేట్లు కూడా మాట్లాడి పంపించండి. వాళ్లను వేళకు రమ్మనమని చెప్పండి."

"సరే"

"ఇంతకూ మీపేరు అడగకుండానే మాట్లాడుతున్నాను." అన్నది ఉమ మాట్లాడడం తనకు తెలియదను కుంటుందేమోనని.

"దానిదేముంది? నాపేరు పద్మ."

ఉమ లోపలికి వెళ్లి కూల్ డ్రింక్ తీసుకువచ్చి యిచ్చింది.

"గ్రేప్ జ్యూసా? లెమనా?" అప్పుడే ఫ్రిజ్‌లో నుంచి తీసింది కనుక చల్లగా వుంది. మెల్ల మెల్లగా తాగుతోంది పద్మ.

"నాకు తెలియదండీ. వారు బజారు నుంచి కొనుక్కొచ్చి ఫ్రిజ్‌లో పెట్టారు."

"ఈ డ్రింక్సు కూడా వందమందికి తయారుచేసి దానిలో మంచుగడ్డలు వేస్తే సరి."

"ఇవి కూడా తయారు చేయచ్చా? అయితే చెయ్యమని చెప్పండి."

"కమలాఫలాలు చాలా చౌకగా అమ్ముతున్నారు. అవి తెప్పించండి. దానికి కావలసినవస్తువులు కూడా పట్టీ రాస్తాను. పళ్ళు తెప్పించి ఒలిపించి వుంచండి. పెద్ద పెద్ద గిన్నెలు తెల్లవి ఉన్నాయా మరి?"

"ఉన్నాయండి. వంట పాత్రలు మా ఇంట్లో అన్నీ వున్నాయి."

"బాగా తోమించి వంటగదిలో బోర్లించి వుంచండి."

సుగుణమ్మ మాట్లాడకుండా చూస్తోంది.

ఎంతమందిని పంపిస్తుందో? ఎవరిని పంపిస్తుందో? సరుకులు తెప్పించి బాగుచేయించాలని ఉమకు అప్పుడే తొందర పుట్టింది.

పద్మ లేస్తూ "వస్తానండీ. రేపు మళ్లీ కలుద్దాము.

మీరు భయపడకండి. మీరు కోరినట్టుగా మీ హోదాకు తగినట్టుగా పిండివంటలు రుచిగా అందరినీ మెప్పించేట్టుగా వుంటాయి. డబ్బు దగ్గర బేరాలు వేయకండి. రేపు మధ్యాహ్నాని కల్లా సామాను తయా రుగా వుండాలి. మళ్లీ కలుసుకుందాం'' అంటూ వెళ్లిపోయింది.

ఆమె గేటు దాటిన తరువాత ఉమకు సందేహం వచ్చింది.'ఈవిడ వంటవాళ్లను పంపిస్తుందా లేక వెంట బెట్టుకు వస్తుందా?' అడగటం మర్చిపోయాననుకుంది.

వెంటనే పార్వతికి ఫోను చేసింది.

''ఏమిటి ఉమా? నీ దగ్గరికి ఎవరూ రాలేదా?''

''వంటవాళ్లెవరూ రాలేదు కాని పద్మగారు వచ్చారు. అవసరమైన వస్తువుల పట్టీ రాసిచ్చారు. అన్నీ రుచిగా అందరూ మెచ్చేటట్టుగా తయారవుతాయన్నారు. ఎంతమంది వచ్చేదీ చెప్పాను పార్వతీ. ఆవిడకు వంటవాళ్లు తెలుసా? మంచి వాళ్లను పంపిస్తుందా?''

''ఎలాగయితేనేమి? నీకు పదార్థాలు బాగుంటాయి. సమయానికి తయారవుతాయి. రుచిగా హోటల్ సరుక్కు తీసిపోకుండా వుంటాయి. డబ్బుకు వెనుకాడకు. ఆవిడకంతా చెప్పావు కదా?''

''చెప్పాను. నీవు కాస్త ముందుగా రాకూడదూ? నాకు ధైర్యంగా వుంటుంది?''

''సరేలే. వీలు చేసుకుంటాను ఉమా. చూడు-నీతో ఒక మాట చెప్పాలి- సామాను రెడీగా వుంచి నీవు బయటకి వచ్చెయ్యి. ఆమెను రకరకాల ప్రశ్నలు వెయ్యకు.''

''మంచిది. వుంటాను. అవసరమయితే మళ్లీ ఫోను చేస్తాను'' ఫోను పెట్టేసింది ఉమ.

రమేష్ యింటికి రాగానే ఉమ సామాన్ల లిస్టు చేతికిచ్చి పరుగెత్తించింది. మరునాడు సామాను బాగు చేయించి వంట యింట్లో పెట్టింది. గిన్నెలు తోమించింది. తాను కాఫీ టిఫెన్ భోజనాల యింట్లో చేసింది.

పద్మ కిందటి రోజు వచ్చినట్టుగానే స్టైలుగా వచ్చింది. ఆమె వెంట ఇద్దరు మగవాళ్లను తీసుకు వచ్చింది. తాను వెంట తీసుకువచ్చిన సంచీతో బాత్ రూమ్‌లోకి వెళ్లి చీరె మార్చుకుని సంచీలో పెట్టుకుని బైటికి వచ్చింది. మగవాళ్లలో ఒకరిని పిండి పిసకమని చెప్పింది. మరొకరు పళ్లాలలో మంచి గింజలు,పొట్టు తీస్తున్నాడు. అంతలో మొదటి అతడు వుండలు చేయగానే పాకం పట్టింది. వుండలు వేయించి పాకంలో వేసింది. రెండు గంటలకు పైగా అయింది బాదుషాలు చేయటానికి. పెద్ద పెద్ద గంపల్లో కాగితాలు వేసి బాదుషాలు పేర్చిపెట్టింది.

ముగ్గురూ కలిసి పళ్లన్నీ శుభ్రం చేసి దానిలో వేయవలసిన వస్తువులు వేసి రెండు పెద్ద గిన్నెలలో డ్రింక్ తయారుచేశారు. అన్నీ ఒక పక్కకు పెట్టి ఇల్లు కడిగి తుడిచి బయటపంపు దగ్గర వాళ్లు స్నానాలు చేసి డ్రెస్సులు వేసుకున్నారు. పద్మ కూడా స్నానం చేసి వచ్చేటప్పుడు కట్టుకున్న చీరే కట్టుకుని, తలముడి సవరించుకుని, పౌడరు వేసుకుని, తిలకం దిద్దుకుని బైటికి వచ్చింది. హేండ్ బాగ్ చేతికి తగిలించుకుంటూ "వస్తానండీ" అంటూ వాళ్లతో గేటుదాటింది.

మరునాడు పెద్ద పెట్టెలాంటి ఓవెన్ తీసుకు వచ్చింది. కేక్ కోసం అన్ని వస్తువులూ వేసి,మైదా,కోడి గుడ్ల రసం, మెత్తటి చక్కెర కలిపే మిషన్‌తో కలిపించింది. ట్రేలలో పెట్టి ఓవెన్‌లో ఈ ట్రేలు ఎక్కించింది. ఎలక్ట్రిక్ కనెక్షను యిచ్చింది. అది అలు అవుతూ వుండగా మగవాళ్లిద్దరూ ఒకరు పిండి కలిపి పిసికారు. ఒకరు కూర తయారు చేశారు. మిఠాయి పొట్లాంలా తయారు చేసిన సగం పూరీలో కూరనింపి ఒకరందిస్తే ఆమె సమపాళంగా వేయించి పోసింది. కాస్త ఆరగానే గంపలకెత్తి కాగితాలు కప్పారు. కేక్ తయారయినట్టు వాసన రాగానే ఎలక్ట్రిక్ కనెక్షన్ ఏపింది పద్మ. అయిదు పెద్ద పెద్ద కేకులు తయారయ్యాయి. వాటి మీద రంగు రంగుల చిన్న చిన్నపూలు 'హేపీ బర్తుడే' లైనింగ్ చేసి అలంకరించింది.

కిందటి రోజులాగనే అక్కడంతా శుభ్రపరచి స్నానాలు చేసి వచ్చేటప్పుడు వేసుకున్న డ్రెస్సు వేసుకుని బైటికి వచ్చారు. పద్మ మాత్రం కూల్ డ్రింక్‌లో ఎన్ని నీళ్లు కలపాలో కలిపి, మంచుగడ్డలు వెయ్యమని చెప్పి ఓవెన్ డబ్బా రిక్షాలో ఎక్కించి వాళ్లతో పంపించింది. బాగ్‌లో నుంచి కాగితం పెన్సిల్ తీసుకుని బిల్లురాసి ఉమ కిచ్చి వెళ్లిపోయింది.

ఆమె గేటు దాటకముందే ఉమ నాలుగడుగుల్లో ఆమెను కలుసుకుని ''పద్మగారూ ఆరుగంటలకు పార్టీ అనుకున్నాం. మీరు తప్పకుండా రావాలి'' అని చెయ్యి పట్టుకుంది.

సరేనంటూ నవ్వుకుని వెళ్లిపోయింది పద్మ.

ఉమ ఒకసారి వంట యింట్లోకి వెళ్లి మళ్లీ పదార్థాలన్నీ కంటితో చూసింది. తల్లీ తనూ కలిసి రుచి కూడా చూశారు.

''ఆవిడ దగ్గరే వుండి చేయించి వుంటుంది'' అన్నది సుందరమ్మ.

ఉమకు మాత్రం ఆవిడ కూడా చేసే వుంటుందన్న అనుమానం తగిలింది. కాని ఎవరితోనూ అనలేదు.

నాలుగు గంటలసేపు నుంచి రమేష్ షామియానా క్రింద కుర్చీలు, బల్లలు సర్దటంలో మునిగిపోయాడు. అతడితో ఇద్దరు అసిస్టెంట్లు పనిచేశారు. ఎనిమిది మంది సర్వర్లు వచ్చారు.

సాయంకాలం ఆరుగంటలవుతూ వుండగా ఒక్కొక్కరే పిలిచినవాళ్లంతా రావటం మొదలుపెట్టారు. సరిగ్గా ఆరున్నర గంటలకు పాపచేత చాకు పట్టించి కేక్ కోయించారు. వెలిగించిన కేండిల్ ఆర్పాచుపాపకు కేక్ ముక్క ఒకటి చేతికిచ్చారు. తండ్రీ తల్లీ చెరొకముక్క తమ నోళ్లలో పెట్టించుకున్నారు పాపచేత.

సర్వర్లు ప్లేట్లు నింపుతూ వుంటే వచ్చిన వాళ్లు ఖాళీ చేస్తున్నారు. డ్రింక్సు తీసుకుంటున్నారు.

మగవాళ్లంతా గుంపులు గుంపులుగా ఒక పక్కకు చేరారు. ఆడవాళ్లంతా మరొక పక్కకు చేరారు. ఉమ పాపనెత్తుకుని ఒక్కొక్కళ్ల దగ్గరికీ వెళ్లి పలకరిస్తోంది. అందరూ ''ఎంతో బాగున్నాయి పదార్థా''లంటూ పళ్ళాలు ఖాళీ చేస్తున్నారు. ఉమను మంచి పార్టీ ఇచ్చిందని పొగిడేస్తున్నారు.


''ఏదీ నీరజగారు? ఆమెను అభినందించాలని నీరిక చేసుకుని వచ్చాను. ఎక్కడున్నారావిడ?'' ఇద్దరు ఆమెను వెతుక్కుంటూ గుంపులో తోసుకుంటూ వెళ్లారు.

''అదుగో - అక్కడ కూర్చున్నదావిడే. ఆమె చుట్టూ మనవాళ్లంతా చేరి ఆమెకు ఊపిరి సలపకుండా చేస్తున్నారు.''

ఉమా,పార్వతీ కూడా ఆ గుంపులో చేరారు.

ఆమె హేర్ స్టైల్, మేకప్, చీరె కట్టడం, ఆ కూర్చోడం, ఆ నవ్వడం, ఆ పలకరింపులూ సినిమాటిక్‌గా వున్నాయి. ఉమ ఆమెనెక్కడయినా చూశానా అని ఆలోచిస్తోంది.

''నీరజగారూ! అంత పెద్ద పోటీలో మీ నవల



## ఆత్మీయమూర్తి తాళ్ళూరి

అపరిచితుడైన అభిమాన రచయిత వెతుక్కుంటూ యింటికి వస్తే కలిగే ఆనందం వర్ణనాతీతం! ఆరునెలల నాడు శ్రీ తాళ్ళూరి నాగేశ్వరరావు గారు నాదగ్గరకు వచ్చి పరిచయం చేసుకున్నప్పుడు నా మనసు ఆనందార్ణవమైంది. చూడగానే ఆకర్షించేరూపం, సరళస్వభావం, మితభాషిత్వం, సునిశిత పరిశీలనాశక్తి, సదా సద్వివేక జ్ఞానం - ఇవీ ఆయనలో నాకు కన్పించిన విశేష గుణాలు. గంట సేపు వున్నాక వెళుతూ 'యువ'కు ఒక నవల రాసి యివ్వమని అడిగారు. ఒకటి రెండు నెలలున్నాక మరలా వచ్చారు. ఎంతో ఆత్మీయంగా మాట్లాడి వెళ్ళారు! యువ పత్రికకు నవల రాసిమ్మని మళ్ళీ అడిగారు. తర్వాత గ్రీటింగ్స్ పంపారు. ఆఖరికి కుమార్తె వివాహమహోత్స వాహ్వాన పత్రిక పంపారు. గ్రీటింగ్స్ పంపాను.

చెడు వార్తలు - మనసు చివుక్కుమనేట్లు - నాగేశ్వర రావుగారికి బాగా సుస్తీ చేసిందని, కాలు తీశేసారని విని బాధ పడ్డాను. ఒకరోజు రేడియోలో అకాలమరణ వార్తవిని నిశ్చేష్టుడనైనాను.

ఇంత త్వరగా వెళ్ళిపోతారనుకోలేదు. రెండు మూడు రోజులు మనసులో గుబులు గుబులుగా దిగులు పడ్డాను. కాలం ఎవరికోసం ఆగదు. పోయిన వాళ్ళు తిరిగి రారు. కాని కీర్తిశేషులు శ్రీ నాగేశ్వరరావుగారి కథలు, నవలలు ఆయనకు చిరంజీవత్వాన్ని సంపాదించి పెట్టాయి. రాసినన్నాళ్ళు ఎడాపెడా సవ్యసాచిలా శర పరంపరగా సాహిత్య సృష్టి చేశారు. రాశిలోను వాశిలోనూ మిన్నగానే రాశారు. వైవిధ్యం, చిత్రకారుని కుంచె తీర్చి దిద్దినట్లు పాత్రల చిత్రణ, పల్లెటూరి వాతావరణం ప్రతిబింబించేట్లు, వాస్తవ పరిస్థితులకు అద్దంపట్టే ధోరణి - ఆయనకు ఎందరో అభిమానులు. వ్యక్తిగా అందరితోనూ బాగా వుండే వాళ్ళనీ, స్నేహపాత్రులనీ, నిరాడంబరులనీ విన్నాను. తరంగిణీ ప్రవాహంలా సాగిన రచనా వ్యాసంగం ఆగిపోయింది! వైవిధ్యపూరితమైన రచనలు వెలార్చే కలం కంటికి కనపడని సుదూర ప్రదేశానికి వెళ్ళిపోయింది! ఆంధ్రదేశంలోని సాహితీ ప్రియుల మనసు చివుక్కుమనేట్లు చేసి తన దారిన తను ఎక్కడికో ఎందుకో వెళ్ళిపోయారు!

నిస్సందేహంగా ఆయన సంస్కరణ నాలా ఎంతోమందికి ఉత్తేజం కల్గిస్తుంది. రచయితకు మరణం లేదన్న అక్షర సత్యం మనసుకు వూరట కల్గిస్తుంది.

—డాక్టర్ కె. రవీంద్ర బాబు

బహుమతి నందుకున్నదంటే మీరదృష్టవంతులనే చెప్పాలి''–ఒకరి తరువాత ఒకరు కరచాలనం చేస్తున్నారు.

ఆమె కదిలినప్పుడల్లా జరీ చీర మిలమిల మెరిసిపోతోంది. ఆమె ఒయ్యారా లొలకపోస్తూ వాళ్లతో మాట్లాడుతున్నది.

''ఎవరండీ ఆమె?''

''ఆమె నీరజగారని నవలలు రాస్తారు. ఆమె నవలలు చదవలేదూ? ఎంత థ్రిల్లింగ్‌గా వుంటాయి! ఎంత సస్పెన్సు! ఎన్ని వందల పేజీలయినా ఏక బిగిలో చదివించేస్తాయా నవలలు. ఏ వీక్లీలోనూ ఆమె సీరియల్ లేకుండా వుండదు. చదివి తీరాలి.''

ఆహూతులంతా ఒక్కొక్కరే వెళ్తున్నారు. షామియానా ఖాళీ అవుతున్నది మెల్లగా.

''నేను కూడా వెళ్తాను ఉమా'' అంటూ వెంట వెంట తిరుగుతోంది పార్వతి.

''పార్వతీ! నువ్వు కూడా తొందరపడితే ఎలా? ఉండు. పాప నిద్రకొరిగింది. మంచమ్మీద పడుకోబెట్టి వస్తా''–ఉమ లోపలికి వెళుతుంటే పార్వతి కూడా వెన్నంటి వెళ్లింది.

''పార్వతీ! వాళ్లంతా నీరజగారని తెగ పొగిడేస్తున్నారు. ఆవిడ నీకు తెలుసా? ఆ నవలలట నీవు చదివావా?'' పార్వతిని ఒక కుర్చీలో కూర్చోమని తనూ కూర్చుంది.

''ఆవిడా? రచయిత్రిగా నీరజ, పచయిత్రిగా పద్మ. నీవు గుర్తుపట్టలేదూ?''

''ఆవిడ మేకప్‌లో కనుక్కోలేకపోయాను. అనుమానం కూడా రాలేదు. చాలా ఆశ్చర్యంగా వుంది. ఇదంతా నిజమేనంటావా? ఇంకా నమ్మలేకుండా వున్నాను.''

''దీనికే ఆశ్చర్యపడకు. పొద్దున ఆరు నుంచి ఎనిమిది గంటల వరకూ ఒక ఇంట్లో వంటచేసి బల్లమీద పెడుతుంది. ఎనిమిదీ నుంచి తొమ్మిది వరకూ ఒక యింట్లో చపాతీలు చేస్తుంది. ఇటు వంటి పార్టీలకు ఆరేసి వందలు తీసుకుంటుంది. మరి ఇద్దరు అసిస్టెంట్లు వుంటారు కనుక వాళ్లకూ ఇస్తుంది. డ్రింకు సీసాలు తయారుచేసి ఇళ్లకు పంపుతుంది.''

''మరెప్పుడు రాస్తుంది?''

''వారానికి నాలుగేసి పేజీలు రాసి ఇస్తుంది ఒక్కొక్కరికి. కథ తక్కువ సాగదీయటం ఎక్కువ! సాయంత్రపు వేళ బీరు తాగుతూ ఒక సమస్యను గురించి చర్చిస్తే ముగ్గురు వ్యక్తులు - ఆ కథ మూడు నెలలయినా ఒక అరంగుళం కూడా ముందుకు పోదు. సంభవమా, అసంభవమా అన్న మాటేలేదు. పాఠకులను గిలిగింతలు పెట్టే రాతలకు పెద్ద ఆలోచనలెందుకు? బాదుషాలు చేయటం కష్టంగాని వీటికెందుకు? అయినా నాకు సాహిత్యాన్ని గురించి బాగా తెలియదనుకో!''

ఇంకా ఉమ తేరుకోలేదు. అంతలో రమేష్ వచ్చాడు లోపలికి.

''అందరూ వెళ్లారా?'' అడిగింది ఉమ.

''పిలిచినవాళ్లంతా వచ్చారు. వచ్చినవాళ్లంతా వెళ్లారు ఉమా. అందరూ మెచ్చుకున్నారు పదార్థాలు బాగున్నాయని. దానికి ఎంత డబ్బయినా ఇవ్వొచ్చు'' అన్నాడు రమేష్.

పార్వతి వెళ్లుతూ ఉమతో చెప్పింది — ''ఉమా! ఆమె రేపు పద్మగా బిల్లుకోసం నీ దగ్గరకి వస్తుంది. ఇదంతా ఆమె ముందు ఎత్తకు. చాలా బాగున్నాయని అంతా మెచ్చుకున్నారని చెప్పి, అడిగిన బిల్లు ఇచ్చెయ్యి. ఆమెను గురించి ఎవరికీ ఏమి చెప్పనని చేతిలో చెయ్యేసి పంపించాను నీ దగ్గరికి.''

''సరే ఎవరయినా మనకేం? పని బాగుంది. అడిగిన డబ్బిస్తాను. పుట్టినరోజు ఘనంగా జరిగింది'' పార్వతిని ఉమ సాగనంపింది.

మరునాడు బిల్లు చెల్లించేటప్పుడు సుందరమ్మ అన్నది — ''పాప పుట్టినరోజు చాలా బాగా జరిగింది. పదార్థాలు చాలా బాగున్నాయని అంతా అన్నారు.''

పద్మ నవ్వుతూ బిల్లు తీసుకుని వెళ్లిపోయింది.

ఉమకు పద్మను గురించి విన్నది చాల లేదు. ఇంకా ఏమిటో తెలుసుకోవాలన్న కుతూహలం ఆమెను నిలవనీయటంలేదు. ఏ పని చేయటానికీ తోచటం లేదు.

నాలుగు రోజుల తరువాత పార్వతి యింటికి వెళ్లింది.

''సాధారణంగా ఇల్లు కదలవే! ఏమిటి విశేషం ఇలా వచ్చావు? పాప బాగుందా?'' అడిగింది పార్వతి.

''పాప బాగానే వుంది. అడుగులు వేస్తున్నది. పాప పుట్టిన రోజుకు నీవు సహాయం చేయకపోతే అంత బాగా జరిగేది కాదు. నీకు కృతజ్ఞతలు చెప్పమని రమేష్ కూడా అన్నారు.''

''అందుకా వచ్చావు? దానిదే ముంది? నేనయితే చెయ్యలేదుకదా? చేసేవాళ్లను చూపించాను — అంతే కదా?''

''అది మాత్రం? ఆవిడకు ఈ వంటకాలేనా, ఇంకేమయినా వచ్చా?''

''ఎందుకు? ఇంకో పార్టీ ఏదయినా తలపెట్టావా?''

''లేదబ్బా. మొన్ననే చాలా ఖర్చయింది. ఎందుకంత ఖర్చని అమ్మ గొణుగుతూనే వుంది. ఒక్కొక్కటే అనుకోకుండా అలా పెరిగిపోయింది. అయినా బాగా జరిగినందుకు సంతోషం. నాకు పద్మగారితో పరిచయం కలిగించవా?''

''అసలు నీవందుకే వచ్చావనుకుంటూనే వున్నాను. పద్మకు నిజంగా తీరిక వుండదు. ఎప్పుడూ ఏదో ఒక పని పెట్టుకుంటుంది.''

''ఆమె మనలాంటి ఇల్లాలేనా? అంటే పిల్లలూ సంసారం… …''

''ఆ… మనలాంటిదే. ఇద్దరు మగపిల్లలు. ఒకడు ఎం. ఎ. చదువుతున్నాడు. ఒకడు బి. కాం.లో చేరాడు. పిల్లల తండ్రి సెక్రటేరియట్‌లో సెక్షనాఫీసరు.''

''వాళ్లిల్లెక్కడ?''

''వెళ్తావా ఏమిటి? చాలా దూరంలో వున్నారు. చిన్న యిల్లు — అన్ని వసతులతో కట్టించుకున్నారు. ఆ ఇంట్లో మూడే గదులు. అందులో ఒకటి వంట యిల్లు. భోజనాలకు వసతీ, స్టోరు — ఇమడ్డాయి దాంట్లోనే.

బాత్‌రూమ్‌లు గదులకే ఎటాచ్డ్. అన్నీ టైల్సుతో మెరుస్తూ వుంటాయి. వాకిట్లో చిన్న వరండా. దానికి గ్రిల్సు. ముందు చిన్న తోట — రంగు రంగుల పూలు. చాలా అందంగా వుంటుంది. ఎవరి పనులు వాళ్లు చేసుకుంటుంటారు కనుక పనిమనిషి లేదు. వాళ్లింట్లో వుంటే విదేశాలలో వున్నట్టే వుంటుంది!''

విస్మయంతో కొట్టుకుపోతున్నది ఉమ.

''కాఫీ కావాలా, డ్రింకా? చెప్పు?''

''ఏదుంటే అదివ్వు. వద్దంటే కోప్పడతావు.''

నవ్వుతూ అంది పార్వతి — ''అవును ఏదో ఆవేశంతోనే మాట్లాడుతున్నాను. సర్లే — ముందీ డ్రింకు తాగు. తరువాత మాట్లాడుకుందాం.''

హాల్లో ఫాను కింద ఇద్దరూ చల్లగాలిలో కూర్చున్నారు. ఉమకు ఏదో మాట్లాడాలని వుంది గాని — పార్వతి మళ్లీ ఏం కోప్పడుతుందోనన్న భయం.

''మీ పాపకు ఎన్ని పేర్లు?''

''ఒక్కటే — శాంతి. నాలుగయిదు కలిపి పెట్టామనుకున్నావా?'' నవ్వింది.

''సామాన్యంగా జరిగేదంతేగా? నాలుగు పేర్లు కలిపి పెట్టడం, ఒక పేరుతో పిలవటం.''

కొంతసేపు మౌనం తారట్లాడింది.

''పార్వతీ! నేను వెళ్తాను. అమ్మ ఒక్కతే వుంటుంది. ఆయా పాపను తీసుకుని బైటికి వెళ్తుంది''— తను ఊరికే వచ్చినట్టు పార్వతికి కృతజ్ఞతలు చెప్పి వెళ్తున్నట్టు అనిపించాలని ఉమ లేచిందని పార్వతికి తెలుసు.

''ఉమా నేనంత వెర్రిదాన్ని కాదు. నీవు పద్మను గురించి పూర్తిగా తెలుసుకోవాలన్న కుతూహలంతో వచ్చావు. నిజమేనా?''

''అవుననుకో. కాని - నీ ధోరణి చూస్తే నాకు భయంగా వుంది. చెబితే వింటాను.''

''నే అన్నాని కాదు ఉమా. మనవాళ్లంతా ఎట్లా ఉన్నారంటే — ఏ పని చేస్తే పరువుపోతుందోనను కుంటారు. చేసేవాళ్లను చూసి హేళనగా నవ్వుతారు. వాళ్లు మాత్రం కబుర్లతో, ఆక్షేపణలతో కాలక్షేపం



ఇటీవల న్యూయార్క్‌లో శ్రీమతి పద్మిని శిష్యురాలు కుమారి పద్మప్రియ జొన్నాడ భరత నాట్య ప్రదర్శన చేసినప్పటి చిత్రం

చేస్తారు. ఎంతసేపటికీ చీరెలు, స్టైల్సూ అంతే. ఆఫీసుల్లో కూడా ఇదే ధోరణి నలుగురు కలిస్తే. మన పని మనం చేసుకుంటే ఏం తప్పు! నీవంటే నీవు కాదనుకో. మొన్న నీకెంత సహాయం చేసింది? డబ్బు తీసుకుంది కనుక అది సహాయమనరు. మనమింతే. మనకు చేతకాదు - ఎవరయినా చేస్తే నవ్వుతాము. ఆమె బేకరీ అండ్ కన్‌ఫెక్షనరీ, కుకరీ, వీవింగ్ సెంటర్లలో శిక్షణ పొందింది. డిప్లొమా హోల్డరు. దీనివల్ల లాభం పొందుతున్నది. ప్లాస్టిక్ పూలు చేస్తుంది. అన్ని రకాల డ్రింక్సూ చేసి సీసాలలో పోసి ఇళ్లకు పంపుతుంది. ఇద్దరు ఆఫీసర్లకు తానెవరో తెలియకుండా మధ్యాహ్నం ఆఫీసులకు టిఫిన్ కారియర్లు పంపుతుంది.''

ఉమ మాట్లాడకుండా వింటోంది కళ్లు పెద్దవి చేసుకుని!

''ఆమె మంచి గాయని. అప్పుడప్పుడు కేసెట్లకు పాటలు పాడుతుంది. డబ్బు బాగా సంపాదిస్తోంది. అయితే ఇన్ని కళలు చేతిలో వున్నా అన్నీ నాకే వచ్చుననుకోదు. అది గొప్ప గుణం.''

''నిజమా నీవు చెప్పేదంతా?''

''నిజం కాకపోతే ఏమిటనుకున్నావు? అమెరికా వంటి దేశాలలో చూడు. తల్లులు పని మీద బైటికి వెళ్తే వాళ్ల పిల్లల్ని చూసినందుకు గంటకింత అని ఇస్తారు. అలా ఎంతోమంది డాలర్లు సంపాదించుకుంటారు. హోటళ్లలో డిష్-వాషింగ్ చేసి విద్యార్థులు డబ్బు సంపాదించుకుంటారు. చాలా మంది ఇక్కడికి వచ్చి గొప్పలు చెప్పుకుంటారు గాని అక్కడ చిన్న చిన్న పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. దానికి కారణం ఆ దేశాలలో చిన్న చిన్న పనులు ఇతరులకు చేసి పెట్టినా, తాము చేసుకున్నా న్యూనత అనుకోరు. మనమో? హేళన చేస్తాము. దారిద్ర్యంలో మగ్గుతాము. వంచన చేసి డబ్బు సంపాదిస్తాము గాని ఒళ్లు వంచలేము. అదీ తేడా!''

''ఇదంతా విన్న తరువాత ఆమె నొకసారి చూడాలని వుంది పార్వతీ.''

''ఎందుకు? నీ నోట్లో మాట దాగదు. సరదా కనుకో, మాటల సందర్భమనుకో— నోరు జారే అనుకో— అందరికీ చెప్పేస్తావు. ఎవరికో ఎందుకు? మీ ఆయనకే చెప్తావు. అలా అందరికీ పాకిపోతుంది. పద్మ నొచ్చుకుంటుంది.''

''నన్ను నమ్ము — నేనలా నోరు జారను.''

''ఇది చివరకు దుష్ప్రచారమయిపోతుందని నా భయం. అందుకే నేనసలు ఎవరికీ చెప్పను. నీ మాట నిలుపుకో!''

ఉమను గేటు వరకూ సాగనంపుతూ, ''ఉమా నేను చెప్పిందంతా ఇక్కడే మర్చిపో. నీ మాట నిలుపుకో'' హెచ్చరించింది.

ఉమ ఒకనాడు సాయంత్రం చల్లగాలిలో లాన్‌లో వేసిన కుర్చీలో కూర్చుని రమేష్‌తో కబుర్లు చెబుతూ... చెబుతూ... నోరు జారనే జారింది. అతడు అతడి స్నేహితులతో...... అలా...... అలా...... •

బహుమతి పొందిన కార్టూన్ స్ట్రిప్

